భర్త ఎదుట దోషిగా నిలబడిన ఆమె జీవితంలో మార్పు?

# పగడరాయి శ్యామలాదేవి కథ

# విధివంచిత

"భరణీ! భరణీ! అది... అది... కనిపించిందిరా" ఆయాసపడుతూ చెప్పాడు శేషాద్రి. అతని గొంతులో విపరీతమైన టెన్షన్. తలవంచుకొని సీరియస్‌గా ఏదో ఫైల్లో మునిగిపోయిన భరణి తలెత్తకుండానే

"ఎవర్రా?" అన్నాడు ఎంతో మామూలుగా.

"అదేరా! ఆ సరోజ..."

చటుక్కున తలెత్తాడు భరణి.

"ఎక్కడ?" అతని ముఖంలోకి ఒక్కసారిగా రక్తం పొంగుకొచ్చింది.

"అదే ఆ రంగమణి కోఠీలో"

అంతగా ఆశ్చర్యపోలేదు భరణి. అలాంటివాళ్ళు చివరికి చేరేది అక్కడికేనని తెలుసు.

ఎన్నాళ్ళుగానో ఎదురుచూస్తున్న వేట దొరికినట్టయింది అతనికి.

"పద, మోటార్‌బైక్ బైటకు తియ్యి. ఇపుడే వస్తున్నాను" అంటూ బట్టలు మార్చుకోసాగాడు భరణి.

వేళగాని వేళలో వచ్చిన భరణిని, శేషాద్రిని చూచి ఆశ్చర్యపోయింది రంగమణి.

"రంగమణీ! ఎవత్తెనో కొత్తపిట్టను పట్టుకొచ్చావటనే?" వంకరగా నవ్వుతూ అడిగాడు భరణి.

"అవును భరణి బాబూ! ఇవ్వాళే వచ్చింది. కానీ మీకు కబురు చేద్దామనుకుంటుండగా మీరే వచ్చారు" అతివినయంగా పలికింది రంగమణి.

భరణి కంఠస్వరం వినగానే అక్కడున్న అమ్మాయిలంతా భయంతో బిగుసుకుపో



యారు. అతను వచ్చాడంటే "తమలో ఎవరికో ఆ రోజు మూడినట్లే" అలా అని అతను వాళ్ళను శారీరకంగా హింసిస్తాడని కాదు. ఆ అభాగ్యులకది మామూలే. కానీ ఈ భరణి వాళ్ళను తాకనైనా తాకకుండానే అంతకు రెట్టింపు యాతన పెట్టగలడు తన మాటల ద్వారా.

"నీ మొదటి అనుభవం ఎలా జరిగిందే?

పడుచువాడా? ముసలాడా?"

"ఒక్క రాత్రిలో ఎన్ని గేమ్‌లు ఆడగలవే?"

"ఇప్పటికి నీ స్కోరెంతే? సెంచరీ దాటిందా? అన్నీ సింగిల్సేనా? లేక బౌండరీలు, సిక్సర్‌లు కూడానా? అందులో వాలాంటి ఎక్స్‌ట్రాలెన్నే?" రంపెల్లాంటి మాటలతో వారి గుండెలని నిలువునా చీల్చెయ్యగలడు. అందుకే అతనంటే హడల్ వాళ్ళందరికీ. ఒళ్ళమ్ముకొని బ్రతికేవాళ్ళు కూడా అలాంటి ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక, సిగ్గుతో చచ్చిపోతూ, మరొకరితో చెప్పుకోలేక ఎవరికి వాళ్ళే మదనపడిపోతుంటారు. అందుకే భరణి వచ్చాడని తెలియగానే ఎవరికి వాళ్ళా ఒకరు జ్వరమంటూ, మరొకరు తలనొప్పి అంటూ తప్పించుకోవాలని చూస్తారు అతని కంటపడకుండా. కానీ రంగమణి కివేమీ పట్టవు. సరుకు విలువకు ఎక్కువగానే మూల్యం చెల్లించే అతనంటే ఆమెకు ఇష్టం. అదీకాక సరుకు నాణ్యత చెడకుండా డబ్బు వస్తుంటే కాదనే అవివేకి కాదు ఆమె. అందుకే వారి ఆటలేవీ సాగవు. భరణి వచ్చాడంటే అందరూ అతని ముందు నిలవాల్సిందే. వారి మనసులు అతని మాటలవల్ల ఎంత గాయపడతాయో ఆ పాషాణమూర్తికి అర్థంకాదు.

"ఒసేయ్ రాణీ! ఆ రోజీని ఇలా పిలువు. నేను రమ్మంటున్నానని చెప్పు" పురమాయించింది రంగమణి.

మెల్లగా మొహంలో ఏ భావం వ్యక్తం కాకుండా నడచి వచ్చింది రోజీ క్యాజువల్‌గా తలఎత్తిన రోజీ ఏదో అద్భుతంగా చూస్తున్నట్టు కళ్ళు విప్పార్చుకొని ఆశ్చర్యంగా నిలబడిపోయింది.

"తను అనుక్షణం ఎవరినైతే స్మరిస్తూందో, ఆపేక్షిస్తూందో, ఆకాంక్షిస్తోందో, అయినా కూడా మళ్ళీ అతనితో ఎక్కడైనా కలుసుకోవటం సంభవిస్తుందేమోనన్న భయంతో కృశించిపోతూ ఉందో అతనే ఇలా ఇంత అకస్మాత్తుగా, తలవని తలంపుగా ఎదుట నిలిచేసరికి ఆమెకు నోట మాటరాలేదు. ఒక్క క్షణం, మరుక్షణం తమ కలయిక ఎలాంటి నికృష్ట పరిస్థితిలో జరిగిందో తెలిసేసరికి ఆమె ముఖమండలం కత్తివేటుకు నెత్తురు చుక్కలేనంతగా నిర్జీవమైపోయింది.

ఎర్రటి చింతనిప్పుల్లాంటి కళ్ళతో, ఆమె దగ్గరగా వచ్చి ఆమె చుట్టూ గుండ్రంగా తిరుగుతూ.

"రంగమణీ! ఇది ఒక రాత్రికెంత సంపాదిస్తుందే?" పరిశీలనగా చూస్తూ అడిగాడు భరణి.

ఆమెకు అతన్ని చూచిన ఆనందమంతా ఇగిరిపోయి "సిగ్గుతో తల తీసికెళ్ళి ఎక్కడో పెట్టుకోవడం" అంటే ఏమిటో తెలిసింది.

"ఆ! ఏదీ భరణి బాబూ! ఇంకా ఇవ్వాళేగా వచ్చింది?"

"పోనీ! నువ్వు అంచనా వేసి చెప్పు" భరణి గొంతులో అపహాస్యం.

"అహ! ఎంతలే! రెండువందల కెక్కువ రాదనుకుంటాను" వెంటనే అతను జేబులో నుండి ఒక యాభై రూపాయల నోట్ల కట్ట, మరో పది రూపాయల నోట్ల

కట్టి ఆమె ముందుకు విసిరివేస్తూ

"రంగమణీ! దీన్ని సాయంకాలం చీకటి పడే వేళకు మా ఇంటికి పంపే ఏర్పాట్లు చెయ్యి ఒక్క నెలరోజులపాటు. సాయంకాలం శేషాద్రి వస్తాడు దాన్ని తీసుకుపోవడానికి" అంటూ వెనుదిరిగాడు.

"ఆ కోఠీలోని మిగిలిన అమ్మాయిలంతా ఒక పెద్ద నిట్టూర్పు విడిచి 'రోజీని' చూచి జాలిపడసాగారు. "ఒక్క రాత్రి రెండు మూడు గంటలపాటు అతన్ని, అతని అసహ్యపు చూపులను, ఈ ఒళ్ళెల్లా నిలువునా చీల్చే అతని మాటలను భరించడమే కష్టం. అలాంటిది ఒక్క నెలరోజులపాటు రాత్రింబవళ్ళు ఈ అమ్మాయి..." తలుచుకోడానికే భయమేసింది వాళ్ళకు.

"అయినా ఇతనికేదేం బుద్ధి? ఎవరైనా శరీరంలోని వేడి చల్లార్చుకోవడానికి ఇలాంటి చోట్లకు వస్తారు కానీ... ఇలా..." కామెంట్ వేసింది ఒక అమ్మాయి.

"అడిగారు. అతన్నెవరో అమ్మాయి పెళ్ళి చేసుకొని మూడు నెలలు తిరక్కుండానే లేచిపోయిందట. అప్పటినుండీ ఇదీ వరస. ఆడదంటేనే ద్వేషం. మనలాంటి వాళ్ళకు డబ్బులు వెదజల్లి, మాటలతో చిత్రవధ చేసి, తన ద్వేషాన్ని ఇలా తీర్చుకుంటున్నాడట" మరో అమ్మాయి అంది.

"అహా! అదేం అయ్యుండదు. మరేం చేయడానికి యోగ్యత లేక, మాటలతో నిప్పులుమ్ముతాడు కాబోలు" అతని వ్యంగ్యాస్త్రాలను ఇంకా రుచి చూడని మరో అమ్మాయి.

అన్నీ వింటున్న రోజీకి "కాదు! కాదు! అతను మగతనంలేనివాడు కాదు" అని గొంతు చిరిగేలా అరవాలనిపించింది.

ఆమె మనసులో అతని పట్ల ఆరాధన మరింతగా పెరిగిపోయింది. "అంటే ఈ పన్నెండు సంవత్సరాలుగా ఒంటరి జీవితం గడుపుతున్నాడా?"

అది ఆమె ఊహించనిది.

"తను వెళ్ళిపోయాక, కొన్ని రోజుల తర్వాత మరో పెళ్ళి చేసుకొని పిల్లాపాపలతో సుఖంగా ఉంటాడనుకుంది. కానీ ఇలా ఒంటరిగా తనను తను శిక్షించుకుంటాడను కోలేదు"

గతం తాలూకు ఆలోచనల్లో పడిపోయిన రోజీ

"రోజీ! శేషాద్రిగారు వచ్చారు" అన్న రాణీ పిలుపుతో ఉలిక్కిపడింది. వేరె



## తులసినీళ్ళు

తన నోట్లో మందు పోసిన నర్సుని అడిగాడు పేషెంటు—

"ఈ మందేమిటి?" అని

"తులసి నీళ్ళు" టక్కున చెప్పింది నర్సు.

—అడపాల సూర్యనారాయణ (యువి)

సందీతో బయటకు వచ్చింది.

ఆటో దిగి ఆ ఇంటివైపు చూచింది రోజీ! పవిత్రమైన దేవాలయం లాంటి ఆ ఇంట్లోకి అడుగుపెట్టడానికి ఒక్కక్షణం తటపటాయించింది. ఈ గడపలోనే తను కొత్త పెళ్ళికూతురిగా గృహప్రవేశం చేసింది పన్నెండేళ్ళ క్రితం. ఎంతో అమాయకంగా, ఎన్నో కలలతో, మరెన్నో ఆశలతో, భరణి సాన్నిధ్యంలో తన జీవితం వడ్డించిన విస్తరి అనుకుంది. కాని తను ఆరాధించే భరణి సాన్నిధ్యం నుండి బలవంతంగా తరుమబడి ఇలా అతని ముందు దోషిగా నిలబడవలసి వస్తుందని ఆమె ఊహించనైనా ఊహించలేదు అప్పట్లో.

"నడవ్వే లోపలికి, ఎలా తప్పించుకుందామా? అని ఆలోచిస్తున్నావా?" శేషాద్రి తోసిన తోపుకి తూలిపడబోయి ఎలాగో నిలదొక్కుకుంది.

"భరణీ! దీన్ని తీసుకువచ్చాను చూడు. నీ బంగారంలాంటి జీవితాన్ని నాశనంచేసి, నలుగురిలో తలెత్తుకోనీయకుండా చేసిన దీనికి జీవితంలో మరెన్నడు మరచిపోనంతగా గుణపాఠం నేర్పు" అతని కళ్ళు నిప్పులు కురుస్తున్నాయి.

అతని చూపుల తీక్షణతను తట్టుకోలేక తలవంచుకొంది.

"ఒసేవ్! ఇలా రావే ఆ తలుపేసి" భరణి గొంతులో చెప్పలేనంత తిరస్కారం.

ఉలిక్కిపడి తలెత్తిన ఆమెకు శేషాద్రి కనిపించలేదు.

వధ్యశిల మీదకు నడుస్తున్న బలిపశువులా అతని ముందుకు వచ్చి నిలబడింది.

అతన్ని అపుడు పరీక్షగా చూసింది ఆమె. పన్నెండు సంవత్సరాలుగా తన గుండె గుడిలో శాశ్వతంగా వ్రేళ్ళూని మూలవిరాట్టుగా నిలిచిపోయిన ఆ మూర్తికీ, సజీవంగా తన ఎదుట కనిపిస్తున్న ఈ మూర్తికీ పెద్దగా తేడా లేదు. పచ్చటి పసిమి రంగులో ఉండే అతను కాస్త వన్నె తగ్గాడు. ఎపుడూ ప్రేమామృతాన్ని వర్షించే కళ్ళలో విషాదంతో కూడుకున్న ద్వేషం, క్రోధం. విశాలమైన అతని వక్షస్థలమూ, బలిష్టమైన ఆ భుజాలు అవమానభారంతో కొద్దిగా వంగినట్లుగా ఉన్నాయి. చెంపలు అక్కడక్కడ తెల్లబడ్డాయి. గడ్డం పెరిగింది.

అతని ఎదురుగా టీపాయి మీద లిక్కర్ బాటిల్స్, ఖాళీవి కొన్ని, నిండువి కొన్ని.

అదే భరణి మొదటిసారి తాగడం—

గొంతు మండుతున్నా, అంతకన్నా ఎక్కువగా రగులుతున్న గుండె మంటలతడ్నింకా దహించి వేస్తుంటే అదుపుతప్పి మరీ తాగుతున్నాడు.

"మూడు నెలలు అర్హతలేని నీకు నా ప్రేమామృతాన్ని రుచి చూపించాను కదూ! దానికి ప్రతిఫలంగా ఇపుడు మూడు జన్మలకు సరిపడా ద్వేషాన్ని కూడా రుచి చూద్దువు గాని" ఆమె దగ్గరగా వస్తూ అన్నాడతను.

అతని ముఖంలోని కాఠిన్యతకు ఒక్కక్షణం నిలువెల్లా వణికిపోయింది ఆమె.

నా దగ్గర ఉన్న ఆస్తి, అంతస్తు, అభిమానం, అనురాగం అన్నీ దోచుకొని పారిపోయారు కదే! ఎక్కడే మీ పిన్నీ, మామయ్య?" తన హృదయంలోని క్షోభ తన మాటల్లో, చేతల్లో ఏ మాత్రం

ప్రకటితం కాకుండా జాగ్రత్త పడుతూ అన్నాడు భరణి.

పెదవి విప్పలేదు ఆమె. ఇంతకన్నా ఎక్కువ సన్మానాన్ని అతన్నుండి ఆశించలేదు ఆమె.

"దోచుకుపోయిన ఆస్తి అంతా ఏమయిందే? నిలువుదోపిడీ ఇచ్చిన దానిలాగా ఇలా నిలబడ్డావు?"

"అవునూ! అదేంటి? ఆ రంగమణి నీ రేటు ఒక్కరాత్రికి రెండువందలే అంటుంది. నా లెక్క ప్రకారం నీవు దోచుకుపోయిన బంగారం, బ్యాంక్ బాలన్స్‌లు కాష్, విలువైన సామానులు, అన్నింటి విలువా కలిపి దాదాపు అరవైవేలు. నీవు నా దగ్గర పడుకుంది తొంభై రాత్రులు. అంటే ఒక్క రాత్రికి సుమారుగా ఆరువందల యాభై రూపాయలపైనే. అలాంటిది ఈ పన్నెండు సంవత్సరాలలో నీ రేటు సగానికి సగం పడిపోయిందా?"

అతను విసిరిన వాక్బాణం సూటిగా వెళ్ళి గుండెల్లో నాటుకుంది. ఆమె కళ్ళనిండా గిర్రున నీళ్ళు తిరిగాయి.

కానీ తుపాకీ చేతబుచ్చుకొని వేటాడటమే ఆనందంగా పెట్టుకొన్న వారికి జంతువుల మీద జాలి ఉంటుందా? వాటిని గాయపరచడమే వారి సరదా.

ఆమె మౌనం అతడ్ని మరింత రెచ్చగొట్టింది.

"అవునూ! నాకు తెలియక అడుగుతాను. నేను నీకు ఎన్నోవాడినే? నా నంబరెంతే? నా తర్వాత ఎంత మందిని పట్టావే? అదే నా తర్వాత ఎంత మంది పక్కలో దొర్లావే?'

ఒక్క క్షణం విరామం.

"ఉండు. ఈ గ్లాసులో మిగిలిన ద్రవాన్ని కూడా గొంతులోకి దిగనీ. అడ్డొస్తున్న ఈ సంస్కారపు పీక నొక్కనీ" అంటూ మిగిలిన ద్రవం గొంతులోకి పోసుకున్నాడు.

"ఇపుడు మాట్లాడుకుందాం. మరీ పచ్చిగా మాట్లాడితే వినేవాళ్ళకు బాగుండదు. నా కిష్టమైన క్రికెట్ లాంగ్వేజ్‌లో మాట్లాడుకుందామా?" అతని గొంతులోని అవహేళనకు ఆమె సిగ్గుతో చచ్చిపోయింది.



## వినిపించని ధ్వని

మనకు వినిపించే ధ్వనులకన్నా ఎక్కువ ఫ్రీక్వెన్సీ ధ్వనులను అల్ట్రా సోనిక్స్ (అతిధ్వనులు) అంటారు. 40 వేల సైకిల్స్ అతిధ్వనులను కుక్కలు వినగలవు. పక్షులు 50 వేల సైకిల్స్ అతిధ్వనులను కూస్తాయి. గ్రహిస్తాయి. గబ్బిలం 30 నుంచి 50 వేల సైకిల్స్ అతిధ్వని తరంగాలను ప్రసారం చేసి చీకట్లో అడ్డంకుల నుంచి ప్రతిధ్వనించిన ప్రతిధ్వని గ్రహించి, సంచరిస్తూ ఆహారం సంపాదించుకోగలదు.

—పధ్యాహ్నపు లీలానంద్

"ఒక్క రాత్రిలో ఎన్ని గేమ్‌లు ఆడగల వే? ఇప్పటికి నీ స్కోరెంతే? ఎన్ని సెంచరీ లు కొట్టావు? అన్నీ సింగిల్సేనా? లేక అప్పుడప్పుడు సిక్సర్స్ కూడా కొడుతుంటా వా? ఇప్పటికి ఎన్ని వికెట్లు లేపేసి ఉంటావే ? అవునూ? ఆ రంగమణే చెప్పిన రేటు సింగిల్ ఆడినందుకా? బౌండరీ ఆడినందుకా ?"

భావగర్భితమైన ఆ వ్యంగ్యోక్తికి ఆమె తల వాలిపోయింది.

అతను ఆమె సమాధానం కోసం ఎదురుచూడ్డంలేదు. అతని ఉద్దేశం కేవలం ఆమెను జీవితంలో మరచిపోలేని వ్యంగ్యోక్తు లతో చిన్నబుచ్చడమే.

అతనికి జవాబులు చెప్పి ఆమె తన అపరాధాన్ని మరింత ఎక్కువ చేసుకోదలుచు కోలేదు.

అందుకే మౌనంగా గరళంలాంటి అతని మాటల్ని మింగుతూ నిలబడిపోయింది.

మరల గ్లాసు నింపుకొని కొద్దికొద్దిగా సిప్ చేస్తూ

"మీ పిన్ని, మామయ్య ఎక్కడ?" అంతవరకూ అవహేళనే పలికిస్తున్న అత ని కంఠంలో ఈసారి క్రోధం తాలూకు మెరుపులున్నాయి.

ఈసారి నోరు విప్పక తప్పలేదామెకు. తలవంచుకునే మెల్లగా "తెలియదు" ఆమె మాట పూర్తి కాలేదు.

తను కూడా కొద్దిగా వంగి గ్లాసులో మిగిలిన ద్రవం ఆమె ముఖం మీద బలంగా చల్లాడు. ఇలాంటి చర్యను ఎదురుచూడలే దు ఆమె. కళ్ళలోకి, ముక్కులోకి, నోట్లోకి ఆ ద్రవం కొద్దిగాపోయింది. కళ్ళు ముక్కు మంటలు పుడుతున్నాయి. ఆ ఘాటైన ద్రవం ముక్కులోకి పోవడంవల్ల కొరబోయి ంది.

అయినా అతనికేం జాలి కలగలేదు.

"వాళ్ళెక్కడున్నారో నీవు చెప్పి తీరవల సిందే! అంతవరకూ నీకు ఈ బందిఖానా నుండి విముక్తి లేదు" కసిగా చేతిలోని గ్లాసును నేలకేసి కొట్టి పెద్దపెద్ద అంగలేసు కుంటూ వెళ్ళిపోయాడు.

"వాళ్లెక్కడున్నారో తెలిస్తే కదా తనకు చెప్పడానికి?" నిర్లిప్తంగా నవ్వుకుంటూ ఆ ప్రదేశాన్ని శుభ్రం చేయసాగింది రోజీ.

అతని మాటలు గుర్తొచ్చాయి.

"ఆలయ ప్రాంగణంలాంటి తన శరీరా న్ని ఎంతమంది ఎన్నివిధాలుగా త్రొక్కినా, తన హృదయపు గర్భగుడిలో అలనాడు అపురూపంగా ప్రతిష్టించుకున్న అతని మూ ర్తి చెక్కుచెదరలేదు" అని చెబితే అతను విశ్వసిస్తాడా?

"ఉహు! అంతా తన భ్రమ"

ఇంతగా తనను అసహ్యించుకుంటున్న అతనికి చెప్పడం కూడా వ్యర్థమే.

గుండెల్ని రగిలించే క్షోభకు వూపిరి పోస్తూ మరో రాత్రి మొదలైన సూచనగా సూర్యుడు అస్తమించాడు. చీకటి పడుతున్న కొద్దీ ఆమె గుండె గుబగుబలాడింది. అతని నోటి నుండి ఎలాంటి మాటలు వినవలసి వస్తుందో, ఎలాంటి తిరస్కారం భరించవల సి వస్తుందోనని ఇరవై నాలుగుగంటలు గడిచినా ఆమె నోటి నుండి తనకు కావలసిన సమాచారం రాబట్టలేకపోయానన్న ఉక్రోషం

కసి ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి అతనిలో. ఎలాగైనా ఆమెతో నిజం కక్కించాలన్న రోషం.

"ఈ రోజైనా చెబుతావా? చెప్పవా? ఎక్కడున్నారు వాళ్ళు?' గర్జనలాంటి అతని స్వరం విని బిక్కచచ్చిపోయింది.

ఒక్క క్షణం నిశ్శబ్దం.

"నాకు జవాబు కావాలి" అతని గొంతులో కోటి శాసనాలు.

"వాళ్ళు ఎక్కడున్నారో తనకు తెలియదని, తనను కూడా మోసగించి ఆ రంగమణికి అమ్మేసి, డబ్బుతో పారిపోయారని" చెబుదామనుకుంది కానీ ఆ తర్వాత జరిగేది ఆమెకు తెలుసు.

మరల తనకు ఆ రంగమణి కోఠీయే గతి. అది తనకు ఇష్టం లేదు. జీవితంలో పరుగెత్తి పరుగెత్తి అలసిపోయింది. ఇక పరుగెత్తే ఓపిక లేదు. అతనెన్ని మాటలన్నా, ఎంతగా అసహ్యించుకున్నా అక్కడనుంచి వెళ్ళిపోలేదు తను"

అతని వైపు నుండి ఆలోచిస్తే, ఏ రకంగా చూసినా పరిస్థితులు తనని దోషిగా నిలబెడుతున్నాయి. ఆ కోఠీలో కుళ్ళిపోయే బదులు ఇతని చేతిలో చావడమే మేలు" మొండిగా నిలబడింది రోజీ.

ఆమె మొండితనం అతన్ని మరింత వైల్డ్‌గా చేస్తోంది.

"ఒసేవ్! ఆ బట్టలిప్పవే!" కావాలనే, సంస్కారం గొంతు నొక్కాలనే పీకల దాకా తాగిన విషి బాగా తలకెక్కింది అప్పటికే. మొహమాటంగా నిలబడ్డ ఆమెను చూస్తూ టీజింగ్‌గా

"నీకు సిగ్గేమిటే? ఇదేమీ నీకు కొత్తకాదుగా? విప్పవే!"

"ఊహూ! నా వల్లకాదు. ఈ మైలబడిన శరీరాన్ని మీకు అర్పించలేను" గిల్టీగా చూస్తూ అంది ఆమె.

"ఓహో! అప్పుడే అక్కడికిపోయిందా నీ బుద్ధి? బురదలో పందిలాగా పొర్లిన నిన్ను కావాలనుకుంటావా? ఛీ!ఛీ!" కాండ్రించి



ఉమ్మేశాడు ఆమె ముఖంమీద.

అంతవరకూ కష్టపడి నిభాయించుకొంటున్న అగ్నిపర్వతం బద్దలైంది ఆమె గుండెలో. లావాలా పొంగిన శోకంలోంచి వెలువడిన ఒకో అశ్రుకణం కను కొలకులలో నిలిచి "సరోజా! సరోజా! ఇంకా ఎందుకమ్మా ఈ బ్రతుకు మీద తీపి" అని అడుగుతున్నట్టుంది. ఆ కన్నీటి బొట్టు అతని కంటబడితే మరెన్ని తిరస్కారపు మాటలను ఎదుర్కోవలసి వస్తుందో తెలిసిన ఆమె దుఃఖం దిగమింగుకొని మౌనంగా అతను చెప్పినట్టు చేసింది.

అతను పరీక్షగా ఆమె శరీరాన్ని చూస్తూ

"ఈ బుగ్గమీద ఈ గాటెక్కడిదే? ఇంతకు ముందు ఇది లేదే?"

"ఈ స్తనాల మీద గాయం ఇంకా పచ్చిగా ఉన్నవే ఎవడో కొరికినట్టు ఉందే? ఎవడే వాడు?"

"ఈ తొడ మీద ఎవడే సిగరెట్టు పీకతో కాల్చినట్టున్నాడు? అది కూడా రతిలో ఒక భాగమేనా?"

"అవునూ! సెక్స్ సన్నగా పొడుగ్గా, నాజూగ్గా ముట్టుకుంటే మాసిపోయేలా ఉండే బెంగాలీబాబు లాంటి వాడితో బాగుంటుందా? చింతమొద్దులాగా ఇంత ఎత్తు, ఇంత లావు ఉన్న వాడితో బాగుంటుందా? లేక మధ్యరకంగా నాలాగా ఉండేవాడితో బావుంటుందా? నిజం చెప్పవే! నాతో సెక్స్ గుర్తుందేమే నీకు?

అతను డ్రింక్స్ ఇచ్చిన కిక్‌తో సంస్కారం పూర్తిగా మరచిపోయి బిహేవ్ చేస్తున్నాడు.

"అమ్మా! అమ్మా! నన్నెందుకు కన్నావే?" మూగగా రోదిస్తోందామె. అతను అలా మాటలతోగాక, కొలిమిలో ఎర్రగా కాల్చిన ఇనుప ఊచతో శరీరంలోని ప్రతి అవయవాన్ని కాల్చినా ఆమె అంత బాధపడేది కాదేమో!

ఎలాంటి టార్చర్‌నైనా భరించడానికి సిద్ధపడ్డ ఆమె నోటి నుండి సమాచారం రాబట్టలేకపోయాడు.

మరునటిరోజు వచ్చిన శేషాద్రితో

"శేషు దాని నోరు విప్పించడం నా వల్ల కాలేదురా! నీవు ప్రయత్నించు. ఏ విధంగానైనా సరే" 'విధం' అన్న వాక్యం ఒత్తిపలుకుతూ సంజ్ఞ చేసి వెళ్ళిపోయాడు.

ఆమెకు నఖశిఖ పర్యంతం శరీరం గగుర్పొడిచింది. శరీరంలోని ప్రతి అవయవంలోనూ, ప్రతి నరంలోనూ మంచు కరిగిన నీరు ప్రవహించినట్టయింది. అతడి సంజ్ఞకు అర్థాన్ని ఊహించలేని పసివయసు కాదామెది. అది తలచుకోగానే ఆమె మనసు దానికి విరుద్ధంగానూ, ఏహ్యభావంతోనూ, ఒక విధమైన క్షోభతోనూ నిండిపోయింది.

చప్పున శేషాద్రి కాళ్ళను చుట్టేస్తూ "అన్నయ్యా!" అంటూ వెక్కివెక్కి ఏడ్చింది.

శేషాద్రి ఆమె జుట్టు బట్టి పైకి లేపుతూ

"అన్నయ్యా!! ఇదెక్కడి కొత్త నాటకమే? నీకు ప్రపంచంలోని పురుషులందరూ బావలేగానీ అన్నయ్యలు కాదే!" ఆ పిలుపుకు సహనం కోల్పోయిన అతను ఈడ్చి బలంగా

ఆమె చెంప మీద కొట్టాడు. ఆమె దవడ పళ్ళు కదలిపోయాయి. ఆ ఊపుకు ఆమె తల సోఫా అంచుకు కొట్టుకొని నుదురు చిట్లింది.

"ఈ ప్రపంచంలోని పురుషులందరూ నాకు బావలే కావచ్చు. కానీ నీవు మాత్రం నాకు అన్నయ్యవే! కావాలంటే ఈ శరీరాన్ని పదిమంది కసాయి వాళ్ళతో రేప్ చేయించు. కానీ నా ప్రాణం పోయినా నిన్ను మాత్రం నన్ను ముట్టుకోనివ్వను" ఎమోషనల్‌గా ఏకవచనంలోకి దిగిపోతూ అంది ఆమె.

ఆమె ఎమోషన్ చూచి కొద్దిగా తగ్గాడు శేషాద్రి. అయినా అది కనుపించనీయకుండా జాగ్రత్తపడుతూ

"నీ మూలాన వాడు బతుకులో అన్ని సుఖాలకూ దూరమై యోగిలాగా బతుకుతున్నాడు కదే! నిన్ను, మీ పిన్నిని, మీ మామయ్యను నిలువునా చీల్చి ఉప్పుపాతర వెయ్యకపోతే నా పేరు శేషాద్రే కాదు. నా పేరు శేషు! ఏమనుకుంటున్నావో! పగబట్టానంటే ప్రాణం తీసేదాకా వదలను" ఆవేశంతో అతని గుప్పెళ్ళు బిగుసుకున్నాయి

"అన్నయ్యా! ఎంతటి నేరస్థుడికైనా శిక్ష విధించే ముందు నీవు చెప్పుకోవలసింది ఏమైనా ఉందా?" అని అడుగుతారు. కానీ మీరు, మీ స్నేహితుడు నాకా అవకాశం ఇవ్వకుండానే శిక్షిస్తున్నారు"

అతని ముందు మోకాళ్ళ మీద కూలబడిపోయి దైన్యంగా అంది.

"ఏం? అవకాశమిస్తే కాకమ్మ కథలు చెప్పి తప్పించుకుందామనా?"

"ఒక్క పది నిముషాలు నాకు అవకాశమివ్వండి. జరిగిన తప్పులో నా ప్రమేయం ఎంత ఉందో మీకే తెలుస్తుంది. అపుడు కూడా దోషిని నేనేనని మీరు నిర్ణయిస్తే, మీ ఇష్టమొచ్చినట్లుగా నన్ను శిక్షించండి" ప్రాధేయపడింది.

"సరే! నీకా అవకాశం ఇస్తున్నాను. అయినా నీవు చెప్పినవన్నీ నమ్మాలని రూలేం లేదుగా!"

"నిజమే! నమ్మాలని లేదు. నేను చెప్పాలనుకోవడం కూడా శిక్ష తప్పించుకుందామనో లేక మీ సానుభూతి కోసమో కాదు. పన్నెండు సంవత్సరాలుగా నా గుండె



## షూటింగ్

గురి తప్పకుండా తుపాకీ పేల్చటంలో పేరుపొందిన తాతారావుని కలిశాడు చంద్రం.

"ప్రతిసారీ బుల్స్ ఐకే సెంటర్లో గురి తప్పకుండా ఎలా షూట్ చెయ్యగల్గుతున్నారు" అడిగాడు చంద్రం ఉత్సాహంగా.

"వెరీ సింపుల్. ముందు షూట్ చేసేసి, ఆ తర్వాత దాని చుట్టూ సర్కిల్స్ గీస్తాను" తాపీగా చెప్పాడు తాతారావు.

జి.మీరాచంద్రశేఖర్ (తిరునల్వేలి)

ల్లో మండుతున్న ఈ అగ్ని నన్నే దహించివే స్తోంది. ఇపుడు చెప్పకపోతే మరి ఈ జన్మలో అవకాశం రాకపోవచ్చు. కనీసం నేను ఆత్మీయులనుకుంటున్న నా దృష్టిలో మీ స్నేహితుడి దృష్టిలో, నేను నిధివంచితనే తప్ప దుశ్చరితను కాదని నిలిచిపోతే చాలు''

''చెరువుగట్లు ఒరుసుకుపోతున్నాయనీ ఎపుడో అది చెట్లనీ, ఆకుల్నీ ఇళ్ళనీ నీళ్ళతో ముంచెత్తి పోస్తుందనీ'' అనిపించింది అతనికి ఆమెను ఆ స్థితిలో చూసి

ఆమె చెప్పడం ప్రారంభించింది.

''నా కథ కూడా చాల కథలలాగానే సవతితల్లితోనే ప్రారంభమైంది. మిమ్మల్ని విసిగించకుండా అతి క్లుప్తంగా చెబుతాను. నా బాల్యమంతా తల్లిలేని పిల్లలకు ఎలా గడుస్తుందో అలాగే గడిచింది. పందొమ్మిదేళ్ళు వచ్చాయి. ఉన్నట్టుండి ఒకరోజు మా పిన్ని తమ్ముడంటూ ఒకతను ఊడిపడ్డాడు. అతని పేరు కృష్ణమూర్తి. ఇన్నేళ్ళలో నేను అతన్ని ఎపుడూ చూడలేదు. పిన్ని తన తమ్ముడు అని చెప్పగానే నేను ముందు పలకలేదు. అతన్ని 'మామయ్య' అని పిలవమనేది పిన్ని. ఎందుకో అతన్ని చూస్తే అలా పిలువబుద్ధి అయ్యేది కాదు. అయినా తప్పేదేముంది?

ఒకరోజు ఉన్నట్టుండి పిన్ని

''సరోజా! నీకో సంబంధం చూశామే. పిల్లవాడు లక్షణంగా ఉన్నాడు. పెద్ద కంపెనీలో ఎగ్జిక్యూటివ్ అట. పేరు భరణి. అన్ని మాటలు, మంతనాలు అయ్యాయి. అతనికి సింపుల్‌గా పెళ్ళి చేసేస్తే చాలట'' అని చెప్పింది. ఆమె అంత ఆప్యాయంగా మాట్లాడుతుంటే ఒకవైపు భయం వేసినా ఈ ఇంటి నుండి వెళ్ళిపోతాననే సంతోషం దాన్ని డామినేట్ చేసింది. అయినా మీ స్నేహితుడిని చూసేదాకా అనుమానం వద లేదు. భరణిగారిని చూశాక నా అనుమానా లన్నీ పటాపంచలై పోయాయి'' పిన్నిని అనవసరంగా అనుమానించానే' అనుకొన్న క్షణాలు కూడా లేకపోలేదు.

భరణిగారు కోరుకున్నట్టుగానే సింపుల్‌గా జరిగిపోయింది మా పెళ్ళి, కొంతమంది స్నేహితుల సమక్షంలో. అది మీకు కూడా తెలుసు. ఆ కొంతమంది స్నేహితుల్లో మీరు భరణిగారికి అత్యంత ఆప్తులు అని తెలుసుకోవడానికి నాకు ఎక్కువ టైం పట్టలేదు.

పెళ్ళి అయిపోయిందే చాలన్నట్టుగా, వాళ్ళ వాళ్ళ పనుల్లో ఉండిపోయిన పిన్ని, మామయ్య నాకు కనిపించలేదు. భయం భయంగా అంతా కొత్త మనుషుల మధ్యలో బెరుగ్గా తిరుగుతున్న నాకు—

''చెల్లెమ్మా! వాడి నోట్లో పెట్టు ఆ మైసూర్‌పాక్ ముక్క. అలాగే అంతా పెట్టేయాలి'' అంటూ భోజనాల దగ్గరా—

''ఒరేయ్! చెల్లెమ్మ ముందే ఏడు మల్లెల ఎత్తు ఉంది. ఆమెను మొదటిరోజే బెదరకొట్టకోయ్''

అన్న మీ మాటలు నా చెవులకు అమృతంలా సోకాయి. పందొమ్మిది సంవత్సరాలుగా తోబుట్టువులు, ఆత్మీయులు లేక ఆప్యాయత కోసం అలమటించిపోతున్న నాకు మీ ఆప్యాయత, అనురాగంతో కళ్ళు చెమర్చేవి. ఆనాడే నా గుండెలో ప్రత్యేకంగా మీకు అన్నయ్య స్థానం కేటాయించాను.

ఇక భరణిగారితో గడిపిన మూడు నెలల

మధురమైన జీవితం జన్మజన్మలకూ మరవిపోలేదు. అతని ప్రేమామృతపు జల్లులో తడిసి ముద్దయిపోయాను. మామూలుగానే అందరూ మగవాళ్ళు చేసినట్లుగానే తన బ్యాంక్ అకౌంట్లు అన్నీ జాయింట్ అకౌంట్లు చేశారు నేను వద్దంటున్నా వినకుండా. సుమారు ఏడెనిమిది తులాల బంగారం నగల రూపంలో పెట్టారు. దేనికీ లోటు లేదు. రోజుల తరబడి ఉపవాసాలు చేసిన మనిషికి ఒక్కసారిగా పంచభక్ష్య పరమాన్నాలు దొరికినట్లయింది. "ఇక నా బ్రతుకు ఇతని సాన్నిధ్యంలో గడిచిపోతే చాలు" అనుకుంటున్న రోజులలో అంటే సుమారు మూడు నెలలవుతుండగా ఉన్నట్టుండి ఒకరోజు పిన్ని, మామయ్య ఊడిపడ్డారు. నా ఖర్మకాలి.

"ఏమిటే సరోజా! నిగనిగలాడిపోతున్నావ్! అల్లుడుగారు నిన్ను బాగా చూసుకొంటున్నట్లుందే?" అంటూ నా నగలన్నీ తడిమి తడిమి వాటి విలువలు అంచనా వేస్తోంది పిన్ని.

"ఇలా మాట్లాడుతోంది ఏమిటా?" అని ఆలోచిస్తుండగానే —

"బ్యాంక్ అకౌంట్లు అన్నీ నీ పేరు మీదుగా మార్చాడటగా అతను?" ఆమెకు ఎలా తెలిసిందో ఎంత తల పగలగొట్టుకున్నా నాకు అర్థంకాలేదు.

"అయితే అన్నీ సిద్ధంగా ఉన్నాయన్న మాట. రేపు అకౌంట్సులో డబ్బులు అన్నీ డ్రా చేయి. ఆ నగలు, ఆ డబ్బు, ఇంట్లో ఉన్న కాష్, మిగతా విలువయిన వస్తువులు అన్నీ మూటగట్టి ఎల్లుండి అతను ఆఫీసుకు వెళ్ళిపోగానే వచ్చెయ్"

ఆమె ఏమి చెబుతుందో కాసేపు అర్థం కాకపోయినా, అర్థమయ్యాక నిశ్చేష్టురాలినయ్యాను.

"అతన్ని మోసగించి పారిపోవడం నా వల్లకాదు" అన్నాను ఎలాగో నోరు పెగుల్చుకొని

"ఏమిటే! నీ వల్లకాదా? మరి వెదికి వెదికి ఇంత మంచివాడ్ని పట్టింది ఎందుకనుకున్నావ్" కళ్ళెర్రచేస్తూ పొడిగించిందామె.

"ఎలా రావో నేనూ చూస్తాను. ఆ కృష్ణమూర్తిగాడ్ని ఎందుకు రప్పించాననుకుంటున్నావు? వాడు నా తమ్ముడనే అనుకుంటున్నావా?" వికటంగా నవ్వింది పిన్ని.



కాలం

భూమిమీద సంచరించే వ్యక్తి చేతికున్న వాచిలో గంట గడిచిన కాలం కాంతివేగంలో 90 శాతం వేగంతో పయనించే అంతరిక్ష నౌకలోవున్న వ్యక్తి చేతికున్న వాచీలో అరగంటే అవుతుంది.
ఇది ఐన్‌స్టీన్ మహాశయుడు విశిష్ట సాపేక్ష సిద్ధాంతంలో కాలస్తంభన ప్రకారం నిరూపించిన విజ్ఞాన విషయం.

—మధ్యాహ్నాపు శీలానంద్

''పిన్నీ! నీ కాళ్ళు పట్టుకుంటాను. ఈ పని మాత్రం చేయకు. అతను నన్ను ఎంత అపురూపంగా చూసుకుంటున్నాడో నీకు తెలియదు. నా ప్రాణం పోయినా పరే నేను రాను'' ప్రాధేయపడ్డాను.

''నీ ప్రాణంపోతే రావు, మరి వాడి ప్రాణం పోతే?'' భయంతో బిక్కచచ్చిపోయాను.

''ఇప్పటికైనా అర్థం అయిందా? ఎల్లుండి మధ్యాహ్నానికి స్టేషన్ కొచ్చెయ్''

''పిన్నీ!'' ఆమె కాళ్ళు చుట్టేశాను. ''నీకు కావలసింది ఆ డబ్బే కదా! అంతా తీసుకెళ్ళు. అతనికి నేనెలాగో సర్ది చెప్పుకుంటాను. నా మీద అనుమానపడితే ఆ శిక్షేదో నేను అనుభవిస్తాను''

''ఓహో! అంత ప్రేమ పుట్టుకొచ్చిందా వాడి మీద ఈ మూడు నెలలలోనే! నీవు బంగారు గుడ్లు పెట్టే బాతులాంటి దానివి. నిన్ను వదులుకుంటానా? అదేం జరగదు''

చివరగా నాకొక ఉపాయం తట్టింది. అప్పటికి నేను రెండు నెలల గర్భవతిని. అదే విషయం ఆమెతో చెప్పాను. ఇలాగయినా నన్ను విడిచిపెడుతుందన్న ఆశతో. నా ఆశ నిరాశే అయింది.

''ఎల్లుండి మధ్యాహ్నానికి నీవు స్టేషన్‌లో కనుపించకపోయావో సాయంత్రం ఇంటికి వచ్చేది వాడు కాదు వాడి శవం. వాడితో ఏమన్నా చెప్పావో, ఆ తరువాత ఏం జరుగుతుందో చెప్పను, చేసి చూపిస్తాను'' కఠినంగా అంటూ వెళ్ళిపోయింది.

ఆమె విషయం నాకు బాగా తెలుసు. అనుకున్నంత పని చేస్తుంది. అందుకే గత్యంతరంలేక కొండంత కళంకాన్ని నెత్తిన వేసుకుని, కన్నీటితో వీడ్కోలు తీసుకుంటూ అతని జీవితం నుండి మౌనంగా నిష్క్రమించాను.

అప్పటికే నేను గర్భవతినని చెప్పానుగా! డాక్టర్ దగ్గరకెళితే సవాలక్ష ప్రశ్నలకు జవాబులివ్వవలసి వస్తుందని, నలుగురికీ తెలుస్తుందని, అతి క్రూరంగా హింసించి చాలా మొరటు పద్ధతిలో నాలో పెరుగుతున్న అతని ప్రతిరూపాన్ని నాశనం చేశారు. ఆ హింసలో నా ప్రాణం పోయినా బాగుండేది. ఇలా మీ ముందు దోషిగా నిలబడవలసిన పరిస్థితి తప్పేది. కానీ పాపిష్టిదాన్ని. ఆ మృత్యుదేవత కూడా నన్ను కరుణించలేదు. నా కడుపులోని అతని ప్రతిరూపాన్ని అయితే నాశనం చేయగలిగారు గానీ నా గుండెల్లో ఉన్న అతని రూపాన్ని మాత్రం కదిలించలేకపోయారు''

''ఆ తర్వాత ఏమయింది?'' శేషాద్రి గొంతులో కుతూహలం

''తర్వాత ఏముంది? మళ్ళీ పాత పాటే మొదలు. బెంగుళూరులో ఎవరో బిజినెస్ మాన్‌ను పట్టారు. మళ్ళీ అతనితో పెళ్ళి, పరిస్థితులు అనుకూలించేదాకా అతనితో కాపురం, అన్నీ అనుకూలించగానే చేతికి దొరికినవన్నీ తీసుకొని ఉడాయించడం''

''అలా ఎంతమందిని మోసగించి పారిపోయారు?''

''భరణిగారు కాక అయిదుమందిని. బెంగుళూరులో ప్రసాద్ అనే బిజినెస్ మాన్. మద్రాసులో రామనాధన్ అనే ఓ లెక్చరర్, విజయవాడలో భానుమూర్తి అనే

ఒక ఫిలిం డిస్ట్రిబ్యూటర్. విశాఖపట్నంలో చిన్నారావు అనే టొబాకో మర్చంట్. హుబ్లీలో జోషి అనే ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్''

''వాళ్ళెవరూ పోలీసు కంప్లైంట్ ఇవ్వలేదా?''

''మీరిచ్చారా?'' ఒక్క క్షణం విరామం.


''ఏమని ఇవ్వగలరు? సాంప్రదాయంగా పెళ్ళి చేసుకొన్న భార్య లేచిపోయిందనా? మగవారిలో ఉన్న ఆ బలహీనతే మేము ఇన్నిసార్లు అంతమందిని మోసగించడానికి ఉపయోగపడింది. అలాంటి ప్రయత్నం చేయబోయిన రామనాథన్ అనే లెక్చరర్‌ను ఎలాంటి అనుమానం రాకుండా రోడ్ యాక్సిడెంట్‌లో చంపేశారు. ట్రాజెడీ ఏమంటే అన్నింటిలోనూ పాపాలభైరవుడ్ని నేనే. తెర వెనుక వున్నవాళ్ళు నిర్దోషులే. మూడు సంవత్సరాలు అలా జరిగిపోయాయి

అప్పటికి నాలో ఉన్న అందాలన్నీ తరిగిపోయాయి. ఇంకెక్కడా పెళ్ళి చేసుకొని మోసం చేయడం కుదరకపోవడంతో బాంబేలో నన్ను అమ్మేసి వదిలించుకున్నారు'' పెద్దగా నిట్టూర్చింది రోజీ.

''ఈ ఊపిరి ఆగిపోయేలోగా భరణిగారిని ఒక్కసారైన కలుసుకోలేకపోతానా?'' అన్న ఆశతో ఇలా బ్రతుకుతున్నాను.

''అంతమందిని మోసం చేసినదానివి, భరణిని మాత్రమే కలుసుకోవాలని ఎందుకు అనుకున్నావు?'' శేషాద్రి గొంతులో అనుమానపు తెరలు.

''నిజమే!'' మీ అనుమానంలో అర్థము ంది. ఎందుకంటే భరణిగారిని మనసారా ప్రేమించాను కాబట్టి. నా గుండె గదిలో గుడికట్టి ఆరాధించాను కాబట్టి. అతనితో పెళ్ళి నిశ్చయించినపుడు అతన్ని మోసం చేసి పారిపోవాలని మా పిన్ని చెప్పకుండా నాకు మంచే చేసిందో చెడే చేసిందో నాకు



ఇప్పటికీ అర్థంకాదు. ఆమె ముందే చెప్పి ఉంటే ఎలా ఉండేదో కానీ, చెప్పకపోవడం మూలాన ఆ లేతప్రాయంలో, సహజంగా అందరు కన్నెపిల్లలలాగానే, మొదటిసారిగా నా యౌవనాన్ని అతి సుకుమారంగా నిద్రలేపిన అతని చుట్టూ నా ఆశలల్లుకున్నాను. నన్ను నేను మనస్ఫూర్తిగా అతనికి అంకితం చేసుకొన్నాను. అతని వల్ల గర్భవతిని కావడం కూడా అందుకు కారణం కావచ్చు. మిగతా అయిదుమందినీ పెళ్ళి చేసుకొన్నా యాంత్రికంగా స్పందన లేకుండా, పనులు చేసుకుపోయాను భరణిగారు కాకుండా ఆ అయిదుగురిలో మరెవరయినా ముందుగా తారసపడి ఉంటే, అతని జ్ఞాపకాలు నాలోనే సమాధి అయిపోయేవి. కానీ భరణిగారిని కలుసుకోవాలన్న ఆశతోనే ఈ ఊరు వచ్చాను. నా ప్రయత్నం ఫలించింది"

మరచిపోయిన మోటార్‌బైక్ కీస్ తీసుకోవడానికి తిరిగి వచ్చిన భరణి, తలుపు కవతలే నిల్చుని ఆమె చెప్పిందంతా విన్నాడు

అతనికి ఆమె పారిపోబోయే ముందు రోజు రాత్రి జరిగిన సంఘటన గుర్తు వచ్చింది.

ఆ రాత్రి ఆమె తన తలను అతని పాదాలపై పెట్టి గుండెలవిసేలా ఏడ్చింది. పాదాలను వెనక్కు తీసుకుందామన్నా ఆ అవకాశం ఇవ్వలేదామె. కన్నీటితో అతని పాదాలను అభిషేకించింది. కన్నీళ్ళు తుడిచి దగ్గరకు లాక్కునేందుక ప్రయత్నించాడు కానీ ఆమె అతని పాదాలపై వాలి అట్టే కరచుకొని విడువలేదు. ఎంత ప్రయత్నించినా సరియైన కారణం తెలుసుకోలేక పోవడమే కాదు, ఆమెను తన ఒడిలోకి తెచ్చుకోలేకపోయాడు.

అది గుర్తు వచ్చి అతని మనసంతా కలచివేసింది.

లోపలికి అడుగువేయబోయేంతలో శేషాద్రి గొంతు వినిపించింది.

"అంతమంది మగవాళ్ళతో తిరిగినదానివి. ఇంకా నీ మనసులో మా భరణే ఉన్నాడంటే నమ్మకం కలగటంలేదు. దానికి ప్రమాణం ఏమిటి?"

"నిజమే! మీకు ప్రమాణం ఎలా చూపించగలను?" నిస్సహాయంగా అంది ఆమె.

"నా గుండెల్నిండా అతనే ఉన్నా, ప్రాక్టికల్‌గా నా గుండెలు చీల్చినా అతని మూర్తి కనుపించదు. కానీ ఇన్నేళ్ళుగా నా గుండె రహస్యపు అరలలో పదిలంగా దాచుకొన్న కొన్ని విషయాలను మాత్రం చెప్పగలను. కానీ అవి మీకు ప్రామాణికంగా పనికివస్తాయో? లేదో మరి?" స్వగతంలోలా అంది ఆమె.

"చెప్పి చూడు"

"అతనికి ఏఏ వంటకాలు ఇష్టమో, ఏవి అయిష్టమో చెప్పగలను. ఒక్క నిముషంలో ఎన్నిసార్లు అతని కనురెప్పలు కొట్టుకుంటాయో, అతను నవ్వినపుడు కళ్ళచివర ఎన్ని ముడతలు పడతాయో, కోపంతో నొసలు చిట్లించినపుడు నుదుటి మీద ఎన్ని గీతలు పడతాయో, చివరకు అతను కొద్దిగా ఒక పక్కకు వంగి నడిచేపుడు అతని వీపు మీద చొక్కా ఎన్ని ముడుతలు పడుతుందో కూడా ఖచ్చితంగా చెప్పగలను. కావాలంటే పరీక్షించుకోండి" ఆవేశంగా చెప్పుకుపోతుంది రోజీ.

వింటూన్న శేషాద్రి ఆశ్చర్యంతో నోరెళ్ళబెట్టాడు.

ఇక భరణి సంగతి సరేసరి. ఆశ్చర్యంతో, ఆనందంతో ఉక్కిరిబిక్కిరవుతున్నాడు.

"తన ప్రతి చిన్న కదలికా ఆమె తన గుండెల్లో అంత పదిలంగా ముద్రించుకుందా? ఇది సాధ్యమేనా? ముప్ఫై సంవత్సరాలు కలిసి కాపురం చేసిన దంపతులలో కూడా భర్తకు ఏ వంటకాలు, ఏ కూరలు ఇష్టమో భార్యకు తెలియదు. భార్యకు ఏ రంగు దుస్తులు ఇష్టమో భర్తకు తెలియదు.

అతని గుండెల్లో ఏనాడో పడిన ఆమె జ్ఞాపకం విత్తు ఆమె తన మాటల్లో చిలికించిన తొలకరి జల్లుకి పెరిగి పెరిగి మహావృక్షమై పోయింది.

"సరోజా!" లోపలికి వస్తూ, ఆర్ద్రంగా పిలిచాడు.

ఆ సంబోధనకు సంభ్రమంగా తలెత్తింది సరోజ.

"అయితే నా రూపు నీ హృదయంలో సజీవంగా నిలచి ఉందంటావు" అతని గొంతులో చెప్పలేని ఆనందం.

కానీ ఆమెకు అది మరొకలా వినిపించింది.

"ఆ విశ్వాసం మీకు కలగడానికి నన్నేం చేయమంటారు?" ఆమె అలా అడిగేసరికి

"నేను ఏం చెయ్యమన్నా చేస్తావా?" కవ్వింపుగా అడిగాడతను. ఒకసారి అగ్నిపరీక్షకు నిలిచి తన పాతివ్రత్యాన్ని నిరూపించుకున్న సీతమ్మను రెండవసారి పరిత్యజించిన రాముడికి వారసుడతను

"చేస్తాను" దృఢంగా అంది ఆమె.

"అయితే నీవు మోసం చేసి పారిపోయి వచ్చిన మిగిలిన నలుగురికీ నేను చెప్పినట్లుగా ఉత్తరాలు వ్రాయి"

"ఏమని?"

"నేను వ్రాసినట్లుగా వ్రాయి. నేను కూడా వాళ్ళలాగా మోసపోయిన వాడినేననీ, నీవు నా ఆధీనంలో ఇక్కడున్నట్లు, వారికి జరిగిన నష్టానికి ప్రతీకారం తీర్చుకోవడానికి రావచ్చుననీ వ్రాయి. ఈ అడ్రసు ఇవ్వడం మాత్రం మరచిపోవద్దు"

ఆ మాటలంటున్నపుడు అతని ముఖం భావ రహితంగా వుంది. కొద్దిసేపటి



### త్యాగం

"రాజీ మనది పవిత్రమయిన ప్రేమ కదూ" అడిగాడు సురేష్.

"అవును" మురిసిపోతూ అంది రాజీ.

"ప్రేమకి పరాకాష్ఠ త్యాగం కదూ" అన్నాడు సురేష్.

"అవును" రాజీ అంది.

"అయితే నేను మన ప్రేమని త్యాగం చేసి మా నాన్న చెప్పిన రెండు లక్షల కట్నం అమ్మాయిని పెళ్ళాడాలనుకుంటున్నాను" సింపుల్‌గా అన్నాడు సురేష్.

—అగస్త్య ప్రగడ రత్నమాం (కేశవపల్లి)

తర్వాత '(వాశాను' అంటూ నాలుగు కవర్లూ నిర్వికారంగా అందించింది సరోజ.

అవి అందుకొని చదివి తల పంకించి అవి పోస్ట్ చేయమని శేషా(ద్రికి అందిస్తూ

"వాళ్ళు ఇక్కడికి వస్తే ఏం జరుగుతుందో తెలుసా?"

"తెలుసు" స్థిరంగా ఉంది ఆమె కంఠం

"ఏం జరుగుతుందనుకుంటున్నావు?"

"వాళ్ళు నలుగురూ, మీరూ కలిసి నన్ను 'ఫుట్ బాల్' ఆడెయ్యొచ్చు. లేదూ కాళ్ళతో తాకడానికి కూడా అసహ్యమనిపిస్తే 'హాకీ' ఆడెయ్యొచ్చు.

ఆమె అపుడు తన మరణశయ్యను తానే పరచుకొని, లజ్జా న్యూనతతో తన పద(భ్రష్టతకు (ప్రాయశ్చితం చేసుకొంటున్నట్లుగా ఉంది.

మరేం మాట్లాడకుండా లేచి వెళ్ళిపోయాడు భరణి వెనక్కి తిరిగి చూడకుండా అయినా ఆమె సజల నయనాల దృక్కులు తన వీపుకు తగులుతున్నాయని అతనికి తెలుసు.

నిజంగా ఈ ఆడవాళ్ళెంత సెంటిమెంటల్ ఫూల్స్. ఒక్కసారి ఎవరినైనా (పేమించారంటే చచ్చారన్నమాటే. ఆమె గుండెల్లో నిలచిన అతని మూర్తి ఆమెను అటు రాజ(ప్రాసాదమెక్కనీయదు. ఇటు శ్మశానానికి పోనీయలేదు. ఆమె జీవితమెపుడూ ఒక ఉప(గహ గమనంలాగానే గడుస్తోంది. దేన్నైతే లక్ష్యంగా పెట్టుకొని (బతుకుతూందో దాని సమీపంగా చేరుకోవడానికి అధికారం లభించదు. దాన్ని వదలి దూరంగా పోవడానికైనా అనుమతి లభించదు.

మూడు నాలుగు రోజులు గడిచాయి. ఒకే ఇంట్లో ఉంటున్నా అపరిచితుల్లాగా ఎవరి ఆలోచనలో వాళ్ళున్నారు. ఆమె తన మనస్సును తెరచిన పుస్తకంలాగా చూపినప్పటి నుండీ అతనిలో సంఘర్షణ (ప్రారంభమైంది.

"ఆమె తన కోసమే సహ(స కోటి దుఃఖాల అగ్నిపరీక్షకు నిలిచి నిష్కళంకమైన మనస్సుతో వచ్చింది. సంఘానికి భయపడి ఆమెను పరిత్యజించడమా? ఆమెకు స్వాగతమిచ్చి ఉచితాసనమిచ్చి ఆదరించకపోవడం న్యాయమా? అది న్యాయం కాదు అని అతని మనసు పదేపదే ఘోషిస్తోంది.

మరో రెండు రోజులు గడిచిపోయాయి. ఉత్తరాలు అందుకున్న నలుగురూ ఒకేసారి వచ్చారు. అదీ కాకతాళీయమే కావచ్చు. కానీ ఎంతమంది మహానుభావులు "(ప్రతీకారం గురించి ఎపుడూ ఆలోచించకు. క్షమ గురించి అసలే ఆలోచించకు. దోషిని ఉపేక్షించి ఊరుకోవడమే అసలైన (ప్రతీకారం, అసలైన క్షమాభిక్ష కూడా" అని గొంతెత్తి అరుస్తున్నా మనిషి (ప్రతీకారం కోసం ఎంత ఆ(తపడతాడన్నది వాళ్ళను చూస్తే తెలుస్తుంది.

"సరోజా! వాళ్ళు నలుగురూ వచ్చారు. నేను పిల్చినపుడు కాఫీ తీసుకునిరా!" భరణి ఆజ్ఞ.

"అలాగే" ఆమె మొహంలో ఎలాంటి భావం లేదు.

ఒక్కక్షణం ఆగి "నీకు భయం వేయటంలేదా?" టీజింగ్‌గా అన్నాడు భరణి.

"లేదు! రోట్లో తలదూర్చి రోకటి

పోట్లకు భయపడే రకాన్ని కాదు. అయినా ది బాల్ ఈజ్ ఇన్ యువర్ కోర్ట్. యు కెన్ ప్లే యాజ్ యూ లైక్'' చివరి మాటలంటు న్నపుడు అప్రయత్నంగా ఆమె కంఠం వణికింది.

చిన్నగా నవ్వుకుంటూ వెళ్ళిపోయాడతను.

''ఫ్రెండ్స్! ఐ యామ్ ఫ్ ఛరణ్'' కరచాలనం కోసం చేయి అందించాడతను. అదేమీ గమనించకుండా నలుగురూ ఒక్కసారిగా

''ఏదీ ఆ లం... మమ్మల్ని మోసం చేసి పారిపోతుందా జుట్టుబట్టి ఈడ్చుకెళ్ళి నడి రోడ్లో నిలబెట్టి బట్టలూడదీసి పిచ్చికుక్కను కొట్టినట్లు కొట్టాలి'' ఒకరికన్నా ఒకరు ఆవేశపడుతున్నారు.

వాళ్ళ మాటలన్నీ వినిపిస్తూనే ఉన్నాయి సరోజకు. ఒక్క క్షణం ''ఈ భూమి బద్దలయి తను అందులో కూరుకుపోతే బాగుండును'' అనిపించింది కానీ అలాంటిదేమీ జరగలేదు.

''చూడండి ఫ్రెండ్స్! మోసపోయిన వాళ్ళలో మొదటివాడిని నేను. ప్రతీకార వాంఛతో రగిలిపోతూ ఉన్న నాకు 'అది వారంరోజుల క్రితం కనిపించింది''


''ఎక్కడ?'' అందరిలోనూ ఆత్రుత.

''రోడ్డు పక్కన. రసం పీల్చి పారేసిన చెరకు పిప్పిలాగా, జుర్రేసిన మామిడి టెంకలాగా. తిండి కూడా గతిలేని స్థితిలో, పుట్టెడు రోగాలతో తీసుకొని తీసుకొని నిన్ననే చచ్చిపోయింది. మునిసిపాలిటీ వాళ్ళు ఆ అనాధ ప్రేతాన్ని ఈడ్చుకెళ్ళారు'' గొంతులో ఎలాంటి భావం పలికించకుండా జాగ్రత్తపడుతూ ముందుకు కొనసాగించాడు.

జరిగిన మోసంలో ఆమె ప్రమేయం ఏమీ లేదనీ, ఆమె పిన్ని, మామయ్య బలవంతంగా ఆమెతో ఆ పనులు చేయించారనీ, అందులో ఒక్కపైసా కూడా ఆమె ముట్టుకోలేదనీ, ఆమె అవసరం తీరిపోయాక సానికొంపల్లో వదిలేశారనీ.

అందరూ ఒక నిట్టూర్పు విడిచారు.

అతనికి కావలసిందీ అదే. వాళ్ళ దృష్టిలో మోసగత్తెగా నీచాతి నీచంగా మిగిలిపోయిన ఆ అమ్మాయి అతిహీనంగా చచ్చిపోవాలి. అపుడే వాళ్ళ ప్రతీకార వాంఛ చల్లారి ఆ



## పెద్దవిత్తనం

డబుల్ కోకోనట్ అని పిలవబడే ఈ అతిపెద్ద విత్తనం పామేసీ ఫామిలీకి చెందిన 'లోడేసియే' వృక్షజాతిది. ఈ చెట్లలో ఆడ, మగ చెట్లు వేరువేరుగా వుంటాయి. ఇవి సే షెల్స్ ద్వీపంలో వున్నాయి. దీని పండు లేక గింజ అతి పెద్దదిగా వుంటుంది. ఈ ఫలం తయారుకావడానికి 10 సంవత్సరాలు పడుతుంది. ఈ పండు కొబ్బరి చిప్పలాంటి గట్టి పదార్థంతో కప్పబడి వుంటుంది. ఇది సాధారణంగా రెండు కొబ్బరి బొండాలు అంటుకుని వున్నట్లుంటుంది. అందువల్ల దీన్ని డబుల్ కోకోనట్ అంటారు.

మధ్యాహ్నపు లీలానంద్

అమ్మాయిని పూర్తిగా మరచిపోయేది. అతను ఊహించినట్టుగానే వాళ్ళ 'రంగో' తృప్తిపడింది. తనకు ప్రతీకారం తీర్చుకొనే అవకాశం లేకపోయిందన్న అసంతృప్తి ఉన్నా అది బయటకు కనుపించకుండా వెనుదిరిగారు.

అంతా విన్న సరోజ బయటకు వస్తూ "రోజీని చంపేసినందుకు థాంక్స్"

ఒక్కసారి అతని పాదాలను స్పృశించాలన్న బలమైన కోరికను బలవంతంగా అణచుకొంటూ కృతజ్ఞతగా అంది.

"సారీ సరోజా! అలా చెయ్యక తప్పలేదు 'రోజీ' మళ్ళీ 'సరోజ' ఆసనం అధిష్టించాలంటే ఆ 'రోజీ' చచ్చిపోవాలి. అందుకే అలా చెప్పాల్సి వచ్చింది."

"అంటే... అంటే..." ఆమెకు మాటలు తడబడుతున్నాయి.

"అవును" భావగర్భితంగా అన్నాడతను

"ఊహూ! వీల్లేదు! ఈ మైలబడిన శరీరాన్ని మీరు స్పృశించకూడదు. బురదలో పందిలాగా పదిమంది పక్కలో దొర్లిన ఈ తుచ్ఛమైన శరీరం మీద లాభపడటం మీకు ఉచితంకాగు"

ఏదో అనుమానం వచ్చి తలెత్తిన ఆమె అతని ముఖంలోని భావాలను పసిగడుతూ.

"అహా! మీరన్న మాటలను మీకప్పజెప్పి మిమ్మల్ని కించపరచడం నా ఉద్దేశం కాదు. ఇది దేవతార్చనకు పనికిరాని పువ్వు. దీనిని మీరు శిరస్సున ధరించకూడదు" నిజాయితీ ధ్వనించింది ఆమె కంఠంలో.

"కాదు సరోజా! మానవుడు చేసే పని మాత్రమే అపవిత్రము, అస్పృశ్యము అవుతుంది కానీ మానవుడు అపవిత్రుడు, అస్పృశ్యుడు కాడు. ఇకపోతే నేను లాభపడుతున్నది నీ శరీరాన్ని అనుకుంటే అది నీ అపోహ మాత్రమే అని చెప్పక తప్పదు. పన్నెండు సంవత్సరాల క్రితం నాలోని తొలి యువ్వనపు ఉద్రేకాన్ని రెచ్చగొట్టి, అది కొలిమిలా మండుతున్న తరుణంలో నీ దారిన నీవు వెళ్ళిపోతే, జ్వలించి తపించిపోతున్న కోరికలను మనసు చంపుకొని అడ్డదారుల్లో తీర్చుకోలేకపోయాను. దానికి కారణం బహుశ నేను హృదయాంతరాళాల్లో నిన్ను ప్రేమించడం వల్ల కావచ్చు. ఆ కోరికల మంటల నార్పడానికి ఎంత శక్తిని క్రోడీకరించుకోవలసి వచ్చిందో బహుశ నీవు ఊహించలేవు. అలా కోరికలన్నీ నీవు రగిల్చిపోయిన అవమానాగ్నిలో కాలి బూడిదైపోగా మధ్యాహ్నం దాటి జీవన సంధ్యాసమయంలో అడుగుపెట్టిన జీవచ్ఛవంలాంటి నాకు ఈ జీవితశేషాన్ని ఆడదాని తోడు లేకుండా గడపడం ఏమంత కష్టం కాదనుకుంటాను. ఇపుడు ఇదంతా చెప్పి నీ తప్పిదాన్ని ఎత్తిచూపడం నా అభిమతం కాదు. ఎందుకు చెబుతున్నానూ అంటే నాకు కావలసింది నీ శరీరం మాత్రమే కాదనీ, మనసు అట్టడుగు పొరలను స్పృశించి, అక్కడి నుండి శరీరాన్ని స్పందింపజేసే ప్రేమనీ చెప్పడానికి" దీర్ఘంగా నిట్టూర్చాడు.

ఒక్క క్షణం విరామం

"జీవితంలో అతి కీలకమైన యువ్వనాన్ని ఎవరో పన్నిన విష వలయంలో చిక్కి మనమిద్దరము చెరోవిధంగా నష్టపోయాము.


ఆప్యాయతానురాగాల కోసం అంగలార్చు కుపోతున్న మనం కనీసం ఈ జీవితపు చరమాంకంలోనైనా ఒకరికొకరమవుదామనీ కష్టసుఖాల్లో పాలుపంచుకొందామనీ అంటున్నాను. ఈ పరిస్థితుల్లో మనకు కావలసింది కేవలం శరీరాలు దగ్గర కావటమే నంటావా? అంతకు మించి మనసుకు సంబంధించిన మరే స్పందనా మనం కోరుకోవటం లేదా?'' నిస్త్రాణగా కుర్చీలో వెనక్కు వాలుతూ భరణి ఒక్కసారి అతని జుట్టులో వేళ్ళు జొనిపి లాలనగా అక్కున చేర్చుకోవాలన్న కోరికను అతి ప్రయత్నం మీద ఆపుకొంటూ అంది సరోజ.

''వీపురుదెబ్బలు కొట్టి బైటకు నెట్టివేయవలసిన నన్ను మీ హృదయ కవాటాలు తెరచి ఆహ్వానించేటంత హృదయ వైశాల్యం మీకున్నా ఆ అర్హత నాకుండద్దూ? ఊహూ! పన్నెండు సంవత్సరాలుగా ఒంటరి జీవితం గడుపుతూ పవిత్రంగా ఉన్న మీ నీడ తాకడానికి కూడా నాకు ధైర్యం చాలడంలేదు'' ఉద్వేగంగా పలికింది ఆమె గొంతు.

''సరూ! నువ్వనుకుంటున్నంత పవిత్రత నాలో లేదు. పవిత్రత అన్నది శరీరానికి మాత్రమేనా? మనస్సుకు అక్కరలేదా? నా శరీరం పవిత్రంగా ఉందేమో కానీ మనసు మాత్రం ప్రతీకార వాంఛతో రగిలిపోబట్టే కదా, అందుబాటులో ఉన్న సానికొంపల్లోని ఆ అభాగ్యులను నా మాటలతో గాయపరిచాను. అవి వారి గుండెల్ని నిలువునా చీల్చేస్తాయని తెలిసినా, నా ప్రమేయం లేకుండా జరిగిన తప్పులవి. ఒకవేళ లేశమాత్రమేనైనా దోషం ఉండి ఉంటే అది నేను నీ పట్ల సంస్కార విహీనంగా ప్రవర్తించిన తీరు వల్ల ముడివెట్టుకుపోయింది. లేని పవిత్రతను నాకు ఆపాదించి నా నుండి దూరం కావద్దు'' పశ్చాత్తాపం నిండిన స్వరంతో నిస్సహాయంగా అన్నాడతను.

ఆమెకు తెలుసు 'సరూ' అనే పిలుపు తన నిర్ణయం సడలించే ప్రయత్నమని

''నాకు కొంచెం ఆలోచించుకునే వ్యవధి



ఇవ్వండి'' అర్థింపుగా అంది సరోజ.

అంత త్వరగా తన దారికి వస్తుందని ఎదురుచూడని భరణి ఆ అవకాశాన్ని వృథాగా పోనీయదలచుకోలేదు.

''ఆలోచించుకునే అవకాశమైతే ఇవ్వగలను. నీ మనసును నీవు సమాధానపరచుకొని, నీకై నీవుగా కావాలనుకుని నా దరిచేరేదాకా నా నుండి నీకెలాంటి ఇబ్బంది ఉండదని హామీ ఇస్తున్నాను. కానీ ఒక్కటి మాత్రం గుర్తుంచుకో. ఏ విధంగానూ నా జీవితం నుండి నిష్క్రమించే అనుమతి మాత్రం నీకు లభించదు'' అతని గొంతులో కోటి శాసింపులు.

ఆ ఆజ్ఞను నిర్లక్ష్యం చేయడం ఆమె తరం కాదన్న సంగతి అతనికి తెలుసు.

ఆ రాత్రి నిదురపోతున్న భరణి పాదాల మీద ఆమె కన్నీటి చుక్కలు పడటంతో అతనికి మెలకువ వచ్చింది. అయినా అతడు కన్నువిప్పలేదు. ఆమెను పలుకరించలేదు. ఆమె వచ్చినట్టే నిశ్శబ్దంగా వెళ్ళిపోయింది. కానీ ఆ అర్ధరాత్రివేళ అతని సన్నిధిలో తన ఆప్యాయతను ఆ చర్య మూలంగా ఎంత విడిచివెళ్ళిందో ఆమెకు తెలియదు.

ఆమె అనుభవిస్తున్న మనస్తాపం అతనికి ప్రతిక్షణం గోచరమవుతూనే వుంది. తాను మనసారా ప్రేమించిన వ్యక్తిని కళంకితుడిని చేయకుండా ఈ జీవితంలో ఎలా పొందాలో ఆమెకు అంతు చిక్కడంలేదు. ఒకవైపు వశము కాని హృదయం మరోవైపు ప్రేమతో గూడిన ఆహ్వానం — ఈ రెండు ప్రతికూలంగా ప్రవహిస్తున్న ప్రచండ ప్రవాహాలు. ఎలా సంగమించి పవిత్రములవుతాయో ఆమెకు పాలుపోవడం లేదు.

వారం రోజులు గడిచిపోయాయి. ఆమె అతనికి కనుపించడం లేదు. ఆ రోజు ఆమెను చూడాలని అతని హృదయం మరీమరీ కోరుతోంది. కానీ ఆమె తీర్థయాత్రల కెళ్ళిందని తెలిసింది. తనతో మాట మాత్రమైనా చెప్పకుండా వెళ్ళినందుకు నిరాశ, క్రోధం అనుభవించవలసిన అతని హృదయం ఆమెపట్ల కరుణతో, వ్యథతో నిండిపోయింది.

ఒక అపరాధం ఒక వ్యక్తిని కృంగదీస్తుంది. అదే అపరాధం చేసిన మరో వ్యక్తి స్వేచ్ఛగా ముందుకు సాగిపోగలడు. అది ఆయా వ్యక్తియొక్క సంస్కారం మీద ఆధారపడి ఉంటుంది. రోజీ నిశ్శేషంగా వచ్చిపోయింది. ఆమెకు అంత్యక్రియలు నిర్వహించడానికే ఆమె తీర్థయాత్రలకు వెళ్ళి ఉంటుంది. ఆమె పడుతున్న మానసిక క్షోభకు ఈ జీవితమే విడిచి పారిపోవాలన్పించినా, తన శాసనానికి కట్టుబడి పంజరంలో పిట్టలాగా తలపగుల కొట్టుకుంటోంది. ఈ ప్రపంచంలో ఏ వస్తువూ ఆమెను బంధింపలేకపోయింది. అట్టి మనిషిని శాసించగల దౌర్భాగ్యం ఆ భగవంతుడు తనకే ప్రసాదించాడు'' అతని కళ్ళు చెమర్చాయి.

మరో రెండు వారాలు గడిచాయి. ఆమె ఆచూకీ లేదు. తన శాసనాన్ని ధిక్కరించి, తన నుండి దూరంగా పారిపోతుందన్న అనుమానం అతనికి ఏ కోశానా లేదు. కాకపోతే ఆమె తనను సంబాళించుకొనేదాకా ఓపిగ్గా ఎదురుచూడక తప్పదు.

మరో వారం తర్వాత యుగయుగాంతాల నుండీ సాగిస్తున్న కఠోర తపస్సు ముగించుకొని ధ్యానం నుండి లేచి వచ్చినదానిలా అతని ముందుకు వచ్చింది సరోజ.

దాదాపు నెల రోజుల నుండి ఉపవాసాలతో, ఆత్మనిగ్రహ సాధనాలతో శరీరం శుష్కించి దుర్బలమై ఉంది. కానీ కళ్ళలో తేజస్సు పెరిగింది. ఇపుడా కళ్ళలో ఎలాంటి భయాలు, అనుమానాలు, ఆత్మన్యూనతలు లేవు.

గర్భగుడిలో వెలిగే దివ్వెలలా 'ఈ చీకటి గుహలో నీ ఉనికిని తెలిపేది మేమే సుమా!'' అని భగవంతునితో అంటున్నట్లుగా నిర్మలంగా, నిశ్చలంగా ఉన్నాయి.

కళ్ళార్పకుండా ఆమెనే చూస్తున్న భరణితో

''ఏంటీ! మళ్ళీ పారిపోయాననుకున్నారా? మీ వస్తువులన్నీ సరిగా ఉన్నాయో లేదో చూసుకొన్నారా?'' పరిహాసంగా నవ్వుతున్న ఆమెను చూస్తుంటే—

''నీ గుండెలో ఏముందీ మాటిమాటికీ చీల్చి చూడాలనిపిస్తుంది సరోజా!'' అన్న మాటలు అప్రయత్నంగా అతని నోటి నుండి వెలువడ్డాయి.

''నాకు అభ్యంతరం లేదు. అక్కడ వున్నది మీ మూర్తేనని మరోసారి రుజువవుతుంది. అంతే!'' ఆమె గుండె గొంతుకలో కొట్టుకుంటోంది.

''ఈసారి అలా మాట్లాడావంటే రేపు వంటమనిషికి కూడా ముఖం చూపించలేనంత కఠినంగా శిక్షిస్తాను'' ఉక్రోషంగా అన్నాడు భరణి.

''అయ్యబాబోయ్! అంత పని మాత్రం వేయకండి'' భయం నటిస్తూ అతని గుండెలో గువ్వపిట్టలా ఒదిగిపోతూ అంది.



## బరువు

కథ రాసి పత్రిక్కి పంపుతూ కవర్‌లో కొన్ని రాళ్ళు కూడా ఉంచి ఉత్తరం రాశాడు జంబు

''అయ్యా! ఇంతకు ముందు నా కథను తప్పి పంపుతూ వెయిట్ లేదన్నారు. అందుకే ఈసారి బరువుగా ఉండేదుకు రాళ్ళు పంపుతున్నాను. కాబట్టి కథను స్వీకరించండి

—ఎస్.ఎస్.మూర్తి